www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 15 నవంబర్ 2022 5



ప్రకృతి సేద్యంపై అవగాహన

ప్రజాశక్తి -(మామిడికుదురు) పి.గన్నవరం

రైతు లందరూ పొలంబడి ద్వారా ప్రకృతి సేద్యం పై అవగాహన పెంచుకుని సాగు పద్ధతులు పాటించాలని ఆదర్శ రైతు రుద్రరాజు సూర్యనారాయణ రాజు పేర్కొన్నారు. ఆర్.ఏనుగుపల్లి లో సర్పంచ్ దొమ్మేటి పార్వతి శివరామ్ అధ్యక్షతన సోమవారం లీడ్ ఫార్మర్ ఇవ్వప్పిసి ఆధ్వర్యంలో పొలంబడి నిర్వహించారు.16 వారాల పాటు పొలంబడి కొనసాగుతుందని ఎమ్.టి.జోన్స్, జోషఫ్ లు తెలిపారు.రసాయన రహిత సాగు పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈదరాద, ఆర్.ఏనుగుపల్లి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు మరియు సంఘ లీడర్లు పాల్గొన్నారు.


ఆర్.ఏనుగుపల్లిలో పొలంబడి కార్యక్రమం

ధాన్యం సేకరణపై అవగాహన

- కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి -అమలాపురం

ఆర్‌బికెల ద్వారా చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియపై రైతులకు విస్తత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ం రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య, కమిషనర్ శ్రీ హరి కిరణ్, పౌరసరఫరాల శాఖ విసి మేనేజింగ్ డైరెక్టర్ జి.వీర పాండియన్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ ధాన్యం సేకరణ సన్నద్ధత ప్రక్రియ అమలుపై ఐదు కోస్తా జిల్లాల కలెక్టర్లు, జెసిలు, పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు ఐదు జిల్లాల కలెక్టర్లతో జిల్లాల వారీగా ధాన్య సేకరణ లక్ష్యాలు, ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, తదిత రాలపై జిల్లాల వారీగా సమీ క్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, మిల్లర్లు సమన్వయ ంతో పనిచేయాలని సూచించారు. 331 రైతు భరోసా కేంద్రాలకు మిల్లులను అనుసంధానించామని, ధాన్యం కొనుగోలు సక్రమంగా సాగేందుకు క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేశా మని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 17,650 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, దీనిలో 16 వేల మెట్రిక్ టన్నులు ఆన్లైన్ చేయడం జరిగిం దన్నారు. జిల్లాలో కొన్ని మండలాల్లో వరి కోతలు ప్రారంభమై ధాన్యం సేకరణ ప్రక్రియ ఆరంభమై రోజువారీగా 7 వేలు మెట్రిక్ టన్ను లు. సేకరించడం జరుగుతుందన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం సేకరించిన నాటి నుంచి 21 రోజుల్లో రైతుకు డబ్బు వారి ఖాతాల్లో జమ చేస్తారన్నారు. ధాన్యం కొనుగోలుకు ఇ బుకింగ్, ఇకెవైసి తప్పని సరి అని, ఇంకా ఎవరైన రైతులు ఇ క్రాప్ నమోదు కాకపోతే వెంటనే నమోదు కావాలని సూచించారు. గతంలో విక్రయించిన ధాన్యం రవాణా కు రైతులు ఇబ్బందులు పడే వారని ప్రభుత్వం ఈ పని ప్రతి ఆర్‌బికె వద్ద కాంట్రాక్టరుకు అప్పగించిందన్నారు. కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర, వ్యవసాయ శాఖ వై.ఆనంద్ కుమారి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కె.తులసి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో దళారీ వ్యవస్థకు చెక్

ప్రజాశక్తి-రామచంద్రపురం

దళారులన నుంచి రైతులను కాపాడేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తోందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ అన్నారు. ఆయన సోమవారం నియోజకవర్గంలో అధికారులతో ఆర్‌డిఒ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి వేణు మాట్లాడుతూ రైతులకు విత్తనం నుంచి ధాన్యం విక్రయం వరకు ప్రభుత్వమే అన్ని కార్యక్రమాలను పర్యవేక్షిస్తుందన్నారు. ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రూ.1530 చెల్లిస్తుందన్నారు. రైతులు ధాన్యంలో తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉండకుండా చూడాలని, అప్పుడే ప్రభుత్వ నిర్ణయించిన ధర అందుతుందన్నారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులతో పాటు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు, రెవెన్యూ, గ్రామ సచివాలయాల సిబ్బంది అందరూ సహకరిస్తున్నారన్నారు. సమావేశంలో ఆర్‌డిఒ పి.సింధుచ తహశీల్దార్ తేజేశ్వరరావు, ఎంపిడిఒ కీర్తి స్పందన వ్యవసాయ అధికారి ఎం.సత్య ప్రసాద్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణు

భీమనపల్లిలో సహకార సొసైటీ వారోత్సవాలు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

భీమనపల్లి సహకార సొసైటి వద్ద 69వ సహకార వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సహకార జెండాను సొసైటి అధ్యక్షులు శిరంగు సత్తిరాజు జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఆకుల వెంకటేశ్వరరావు, సభ్యులు జంపన బాపిరాజు, నాగులపల్లి వీరన్న, జంపన రామరాజు,కౌలు రైతు సభ్యులు సలాది స్వామినాయుడు, సిఇఒ పి. దుర్గాప్రసాద్, ఆర్‌బికె విఎఎ, హెచ్ఎఎలు జి.దుర్గ, వినీత, దినేష్, కుమారి,సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారమే 'స్పందన' ధ్యేయం

ప్రజాశక్తి-అమలాపురం

అర్జీల సత్వర పరిష్కరించడమే 'స్పందన' ధ్యేయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. సోమవారం జిల్లాస్థాయి స్పందన స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో నిర్వహించారు. అర్జీదారుల నుంచి కలెక్టర్ హిమాన్షు శుక్లా, జెసి ధ్యాన్ చంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తి బాబు వినతులను స్వీకరించారు. ఆయా శాఖల ద్వారా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో 185 అర్జీలు స్వీకరించారు. వివిధ సంక్షేమపథకాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన, రెవెన్యూ సేవలు, సర్వే, పెన్షన్ ఐ.పోలవరం మండలం తిల్లకుప్ప గ్రామస్తులు సముద్రపు నీరు పొలాల్లోకి చేరడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తదితర సమస్యలపై అర్జీలు అందాయి. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయి పర్యటన వెళ్లిన సందర్భంలో గ్రామ సచివాల యంలో మీ మీ శాఖలకు సంబం ధించిన సమస్యలు పరిష్కారంపై ప్రత్యేకమైన దృష్టి కేంద్రీకరించా లన్నారు. జిల్లాస్థాయి అధికారులు అందుబాటులో ఉండి నిర్దేశిత కార్యక్రమం పట్ల తక్షణమే స్పందించాలన్నారు. అర్జీల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయి సందర్శన ఫొటోలను స్పందన పరిష్కార వేదిక యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా పూర్తి సంతృప్తి స్థాయి లో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ ఎ. వైఎస్సెల్, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు వై.ఆనంద్ కుమారి, జిల్లా పంచాయతీ అధికారి వి.కృష్ణకుమారి, జిల్లా వైద్యసేవల సమన్వయ అధికారిని డాక్టర్ పద్మశ్రీ రాణి వివిధ శాఖల చేసిన అధికారులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలని అంగన్‌వాడీల వినతి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

తమ డిమాండ్ లు నెరవేర్చాలని సోమవారం మండలంలో ఆయా గ్రామ సచివాలయాల్లో అంగన్ వాడీ కార్యకర్తలు గ్రామ సచివాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. అంగన్‌వాడి కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని పెంచాలన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని, తూర్పుగోదావరి జిల్లా రాయవరం ప్రాజెక్టు రాజకీయ వేధింపులతో తొలగించిన అంగన్‌వాడీలను వెంటనే విధులలోకితీసుకోవాలని వినతి పత్రాల్లోపేర్కొన్నారు.


గొల్లవిల్లిసచివాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రపంచ మధుమేహ నియంత్రణ దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రపంచ మధుమేహం నివారణా దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లాలో పలు చోట్ల ప్రత్యేక వైద్యశిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా మధుమేహ నియంత్రణకు పాటించాల్సిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు.

మండపేట మధుమేహ వ్యాధి నివరణా దినోత్సవాన్ని పురస్కరించుకుని షుగర్ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ సబ్బెళ్ల సూర్యనారాయణ రెడ్డిని పిఎంపి అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మధుమేహ వ్యాధి బారిన పడిన వారు జీవన, ఆహార విధానాల్లో మార్పులు చేసుకోవాలన్నారు. ప్రతి రోజు అరగంట నడక తప్పనిసరిగా పాటించా లన్నారు. పంచదార, బెల్లం, సీతాఫలం, సపోటా, కొబ్బరి నీళ్ల, కొబ్బరికాయలను పూర్తిగా విడిచిపెట్టేయలన్నారు. వైద్యులసలహా మేరకు మందులు వాడుతూ అవసరమైన పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవడం ద్వారా వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కోన సత్యనారాయణ, మారిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి వానపల్లి కనకరాజు, అనిల్, మండిపూడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** చొప్పెల్లలో ప్రపంచ మధుమేహం వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా రావులపాలెం ఫుల్బ్రాన్ ఇండియా వారి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ ఎస్.రాంబాబు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, సర్పంచ్ దంగేటి చంద్రకళ, వైసిపి నేత దంగేటి బాపనయ్యలు సోమవారం ఈశిబిరాన్ని ప్రారంభించారు. ఎంపిపి మాట్లాడుతూ మధుమేహం వ్యాధిని ప్రతి ఒక్కరు అదుపులో ఉంచుకొని తగుజాగ్రత్త వహించాలన్నారు. అనంతరం డాక్టర్ మౌనిక పర్యవేక్షణలో ముఖ్యంగా చక్కెర వ్యాధితో బాధపడుతున్న గ్రామస్తులకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్యామ్ సుందర్, వైసిపి నాయకులు జాంపోలు మాణిక్యం, టేకి సత్యనారాయణ, వైద్య సహాయకులు పాల్గొన్నారు.


మండపేటలో డాక్టర్ సూర్యనారాయణరెడ్డికి సన్మానం


చొప్పెల్లలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి తోరాటి


పంపిణీ చేస్తున్న పులపర్తి రవికుమార్

నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - మామిడికుదురు(పి.గన్నవరం)

పి.గన్నవరం మండలం నరేంద్రపురంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రులైన బాధిత కుటుం బాలను సోమవారం టిడిపి శ్రేణులు పరామ ర్శించారు. జిల్లా ఎస్‌సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పులపర్తి రవికుమార్ చేతుల మీదుగా నిరాశ్రులైన చిట్టిమేను సత్య వతి, అవాలు పద్మావతి కుటుంబాలకు 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు, నగదు అంద జేశా రు. కార్యక్రమంలో తోలేటి సత్య నారా యణ, సంసాని పెద్దిరాజు, నక్కా సునీల్ రాజు, కేదాసి చిన్న, బడుగు భాస్కర జోగేష్, విత్త నాల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

చల్లాకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

పెనికేరులో స్థానిక చర్చి నందు సోమవారం ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు కొమ్ము నారాయుడు ఆధ్వర్యంలో ఇటీవల డాక్టరేట్ పొందిన డాక్టర్ చల్లా ప్రభాకర్రావును పాస్టర్ లివింగ్ స్టన్, సంఘసభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వనం చిన్నావతి, వైసిపి నేతలు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లా సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

అమలాపురం నెహ్రూ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో నెహ్రూ చిత్రపటా నికి కలెక్టర్ హిమాన్షు శుక్లా పూలమాల వేసి నివాళు లుఅర్పించారు. ఈ సందర్భంగా జనుపల్లి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ బాలికలతో బాల దినోత్సవం నిర్వహించారు. బాలల చేత కేక్ కట్ చేయించారు. జిల్లా రెడ్ క్రాస్ కోశాధికారి సతీష్ రాజు వితరణతో సమకూర్చిన దుప్పట్లను, ఆహార ప్యాకెట్లను 70 మంది బాలల అందజేశారు. **అంబాజీపేట/ మామిడికుదురు** అంబాజీపేట హైస్కూల్ నందు హెచ్ఎం బి.హనుమంతరావు అధ్యక్షతన బాలల దినోత్సవం నిర్వహించారు. వివిధ పోటీలలో విజేతలకు సెలయేరు పత్రికా సంపాదకునిచే బహుమతులు అందజేశారు. మామిడికుదురు శాఖ గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి ఎంఇఒ ప్రసాద రాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయాధికారి ఎకెవిఆర్ సూర్యనారాయణ బాలలకు స్వీట్ పంపిణీ చేశారు. గాలి దేవరపాలెం ఎంపిపి స్కూల్, అంగన్‌వాడీ పిల్లలతో వివిధ రకాల వేషధారణలతో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. బి.దొడ్డవరం లో పసుపులేటి మహాలక్ష్మి రావు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. **రామచంద్రపురం** స్థానిక ముచ్చిమిల్లిలో ఉన్న మోడరన్ ఎబిసి ప్రైమరీ స్కూల్‌లో చిల్డ్రన్స్ డే వేడుకలు జరిగాయి. మంత్రి శ్రీనివాస వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మోడరన్ ప్రైమరీ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి ఎ.రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మోడరన్ అధినేత లయన్ జి.వి.రావు.పాల్గొన్నారు. ద్రాక్షారామ జెడ్‌పి హైస్కూల్లో హెచ్ఎం పిఎస్‌బిఎస్‌కె.సుందరి ఆధ్వర్యంలో, హసన్ బాద లో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. **మండపేట** స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. రెండో వార్డు కౌన్సిలర్ చిట్టూరి సతీష్ మాట్లాడారు. తొలుత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ జూలియట్, కరస్పాండెంట్ రీనా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ఆలమూరు** చెముడులంక జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో విద్యా కమిటీ చైర్మన్ సుంకర శ్రీనివాసు, హెచ్ఎం ఏడిద నాగేశ్వరరావు తదితరులు నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **అమలాపురం రూరల్** ఈదరపల్లి ఎస్ ఆర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో హెచ్ఎం వడ్డీ కృష్ణవేణి అధ్యక్షతన బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాయుడు వరలక్ష్మి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, విద్యార్థులచే కేక్ కటింగ్ చేయించారు. కార్యక్రమంలో సిఆర్‌పి జి.నాగన్న, పాఠశాల ఉపాధ్యాయులు కడలి నాగశ్రీ, పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ పరమట రాజు, పాఠశాల దాతలు ముసిని సత్యనారాయణ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అమలాపురం పట్టణం స్థానిక వేంకటేశ్వరా డిగ్రీ కళాశాల లో బాలల దినోత్సవం నిర్వహించారు .**ఆత్రేయపురం** వాడపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హైదరాబాద్ కు చెందిన బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ వారి సాయంతో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం నాదెళ్ల వెంకట రావు మాట్లాడుతూ బాలల దినోత్సవం పురస్కరించుకుని ఆటల పోటీల్లో విజేలకు రూ.5వేలతో మెడల్స్ , మెమెంటోలు అందజేసినందుకు బిగ్ హెల్ప్ సంస్థ వారికి కృతజ్ఞలు తెలిపారు.


అమలాపురంలో విద్యార్థులతో బాలల దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్


ఈదరపల్లిలో నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేస్తున్న సర్పంచ్ వరలక్ష్మి


మండపేట సెంయిట్ ఆన్స్ లో బాలల దినోత్సవం


మామిడికుదురులో వివిధ వేషధారణల్లో విద్యార్థులు


అయినవిల్లిలంకలో సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఎ

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-అయినవిల్లి

సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి అందాలన్న ఆలోచనతో సిఎం జగన్ గడప గడపకూ..మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రవేశపెట్టారని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు తెలిపారు. సోమవారం అయినవిల్లి లంక సచివాలయ పరిధి గ్రామాల్లో గడప గడపకూ.. కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్ఎ ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు బొంతు రాజేంద్రప్రసాద్, ఎంపిటిసి సభ్యురాలు దాసరి శైలజా, నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -యంత్రాంగం

జిల్లాలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

మండపేట స్థానిక ఏడిద రోడ్డులో శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. వార్డు కౌన్సిలర్ ముక్కా లోవలక్ష్మి కౌన్సిల్‌విప్ పోతంశెట్టి వరప్రసాద్ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. తొలుత నెహ్రూ, సరస్వతీ దేవి చిత్ర పటాలకు పూలమాలలు వేశారు. గ్రంథాలయాధికారి ఎన్.బాల మాట్లా డుతూ 20 తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతా యన్నారు. **కపిలేశ్వరపురం** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ప్రారంభించారు. గ్రంథాలయాధికారి డి.శివ కుమారి ఆధ్వర్యంలో సర్పంచ్ సాక శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నెహ్రు, గాంధీ, సర్ ఆర్డర్ కాటన్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తామని శివకుమారి తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి సాయి ప్రసాద్, వైసిపి నాయకులు పీతల శ్రావణ కుమార్, కుడిపుడి విజయ్ కుమార్, పితాని సురేష్, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** పట్టణంలో గల శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ దడాల వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి, వార్డ్ కౌన్సిలర్లు తోట అమ్మాజీ సూరిబాబు 50 మందిపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

ప్రజాశక్తి -మండపేట

పేదు సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. సోమవారం స్థానిక విజయలక్ష్మి నగర్‌లో వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు సెంటున్నర స్థలంలో ఇల్లు నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సుమారుగా 31 లక్షలు కాగా మండపేట నియోజ కవర్గంలో 9278 మందికి పేదలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన లేఅవుట్ లలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు.ఈ ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇటీవల జనసేన నాయకులు ఇళ్ళను పరిశీలించి ఇళ్ల సముదాయంలోకి నీరు వెళ్లింది, నిలబడిందని విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో సెంటు భూమి కూడా ఇళ్ల స్థలంగా పేదలకు ఇవ్వలేదన్నారు. సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, సాధనాల శివ భగవాన్, కౌన్సిలర్ మెండు భవాని మురళి, పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

మాజీ ఎఎంసి చైర్మన్ బాబులు మృతి తీరని లోటు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గణపతి నాగ సత్యనారాయణ (బాబులు) మృతి టిడిపికి తీరని లోటని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. అంబాజీపేటలో సోమవారం మండల టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి ఆధ్వర్యంలో జరిగిన బాబులు సంతాప సభలో బాబులు కుటుంబాన్ని మాజీ మంత్రి తో పాటు పలువురు పరామర్శించారు. బాబులు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, రామచంద్రపురం టిడిపి ఇన్ చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎంఎల్ఎ లు బండారు సత్యానందరావు, దాట్ల బుచ్చిబాబు, వనమాడి కొండబాబు, అయిదాబత్తుల ఆనందరావు, జెడ్‌పిమాజీ చైర్మన్ నామన రాంబాబు, మెట్ల రమణబాబు, సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య, మాజీ ఎంపిపి డివివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


బాబులుకుటుంబసభ్యులను పరామర్శిస్తున్ననేతలు

మంత్రి విశ్వరూప్‌ను కలిసిన అధికారులు, నేతలు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

గుండె శస్త్ర చికిత్స విజయవంతమై అనంతరం మంత్రి పినిపే విశ్వరూప్ అమలా పురం వచ్చారు. ఆయన కాటన్ గెస్ట్‌హౌస్‌లో ప్రజలకు అందుబాటులో ఉన్నారు. సోమవారం వైసిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి దంగేటి రాంబాబు, వైసిపి గ్రామ కమిటి అధ్యక్షుడు సలాది సతీష్, ఎంపిడిఒ కెఎస్.గౌరీ కుమారి, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి కృష్ణాజి, వీధి సత్యనారాయణ, కార్యదర్శులు తిక్కిరెడ్డి రామకృష్ణ, ఎపిఎల్ నరసింహం, పెట్టా నాగేశ్వరరావు, పివి.రామారావు, వర్రే నాగేంద్ర, కెఎస్.రామలక్ష్మి, పరమట సాయి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి విశ్వరూప్‌నకు పుష్పగుచ్చం అందజేసి సంపూర్ణ ఆరోగ్యంతో పాలన సాగించాలని ఆకాంక్షించారు. **అమలాపురం రూరల్** ఇటీవల గుండె శస్త్ర చికిత్స అనంతరం అమలాపురం వచ్చిన మంత్రి పినిపే విశ్వరూప్ ని సోమవారం మండలం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ కలిసింది. మంత్రి త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రార్థనలు చేశామని అమలాపురం మండల కో ఆప్షన్ సభ్యుడు, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మొసలి స్పర్జన్ రాజు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో ఫెలోషిప్ మండల సెక్రెటరీ పాస్టర్ ఏసుబాబు, ట్రెజరర్ సాల్మన్ రాజు, నోబుల్ రాయ్, రవి పాల్ తదితరులు పాల్గొన్నారు.


విశ్వరూప్‌తో అధికారులు, నాయకులు


విశ్వరూప్‌తో పాస్టర్స్‌ఫెలోషిప్ కమిటీ

సిఎం పర్యటనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-రాజోలు

ఈనెల 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ పర్యటనను విజయవంతం చేయాలని రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు కోరారు. సోమవారం మలికిపురం మండలం కత్తిమండ ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో సిఎం పర్యటనకు సంబంధించి వైసిపి నాయకులకు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు దిశా నిర్దేశం చేశారు.నియోజకవర్గం నుంచి ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలను నరసాపురం తీసుకుని వెళ్లాలని కోరారు.

కార్టూ'నిజం'



అదెలాగో కనుక్కోండి సార్.. మనమూ కిరికిరి చేయిద్దాం..!!

కళాశాల స్థలం ఆక్రమణకు గురైతే సహించం

ప్రజాశక్తి-జగ్గంపేట

జగ్గంపేట డిగ్రీ కళాశాల స్థలం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఆక్రమణకు గురైంది, విద్యార్థుల ప్రయోజనం నిమిత్తం దాన్ని అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజా స్పష్టం చేశారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర నాయుడుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. కళాశాల నిర్మాణంతోపాటు క్రీడామైదానానికి తీర్చిదిద్దడానికి అనుగుణంగా 10 ఎకరాల భూమిని గత ప్రభుత్వం కేటాయించగా మిగిలిన భూమిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పది నుంచి 15 అడుగుల కళాశాల స్థలం ఆక్రమణకు గురయ్యిందన్నారు. ఆక్రమణ ఫలితంగా భవిష్యత్తులో విద్యార్థులు క్రీడా ప్రదేశాన్ని కోల్పోయే అవకాశం ఉందన్నారు. కమ్యూనిటీ హాలుకు సంబంధించిన వారు వెంటనే వెనక్కి తగ్గాలన్నారు.

రిక్షా కార్మికులకు బ్యాంకు రుణాలివ్వాలి

ప్రజాశక్తి-సామర్లకోట

రిక్షా కార్మికులకు ఉపాధి కోసం కొత్త రిక్షాలు కొనుక్కునేందుకు రుణాలు వ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో రిక్షా కార్మిక సంఘం 10వ మహాసభలో శ్రీనివాస్ మాట్లాడుతూ అనేకమంది కార్మికుల రిక్షాలు పాడయ్యాయని, కొత్త రిక్షాలు కొనుక్కోలేక అనేక మంది కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. బ్యాంకుల్లో సెక్యూరిటీ లేకుండా బ్యాంకు రుణాలను మంజూరు చేయాలని కోరారు. వయసు మళ్లిన రిక్షా కార్మికులకు పింఛన్లు అందించాలని కోరారు. రిక్షాసంఘం నూతన కమిటీ ఎన్నిక గౌరవాధ్యక్షులు చల్లా మహేష్, అధ్యక్షులు ముప్పిడి సత్తిబాబు, కార్యదర్శి కరక మాణిక్యం, ఉపాధ్యక్షులు బొబ్బాది సింహాద్రి, సహకార్యదర్శి మరడబుడి నాగరాజు, కమిటీ సభ్యులుగా చెప్పల నాగరాజు ఎన్నికయ్యారు.

ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని వినతి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఎంఎల్సి తోట త్రిమూర్తులు కాజులూరు మండలం పల్లిపాలెంలో సుమారు 35 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని, ఆ భూమిని బ్యాంక్‌లో తనఖా పెట్టి సుమారు రూ.5 కోట్లు అప్పు తెచ్చారని జనసేన పార్టీ నాయకులు కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. పార్టీ పిఎసి సభ్యుడు పంతం నానాజీ, పితాని బాలకృష్ణ, పార్టీ మండపేట ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ, అమలాపురం పార్టీ ఇన్చార్జ్ శెట్టిబత్తుల రాజబాబు తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. అప్పటి రామచంద్రాపురం ఆర్‌డిఒ లేండ్ ప్రొసెసింగ్ అధికారి కలిసి సర్వే చేసి తోట కబ్జా చేసిన భూమి ప్రభుత్వానిదని తేల్చారని నివేదిక అందించారన్నారు. ఆ భూమిని స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలకు కేటాయించాలని కోరారు.

గాంధీ సత్రం పాలకవర్గం నియామకం

కోటనందూరు : తుని గాంధీ సత్రం నూతన పాలకవర్గాన్ని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా ఆదేశాలతో కమిషనర్ హరి జవహర్ లాల్ నియమించారు. చైర్మన్‌గా అనిశెట్టి సూర్యచక్రవర్తి, సభ్యులుగా చెక్క ఈశ్వర్రావు, బోడపాటి సుబ్రహ్మణ్యం, లక్ష్మీ, కొండ వెంకట్రావు, శ్రీను నియమితులయ్యారు. నూతన పాలకవర్గానికి తుని మునిసిపాలిటీ చైర్మన్ ఏలూరు సుధా బాలు పలువురు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

జగనన్న కాలనీల పరిశీలన

యు.కొత్తపల్లి : పేద ప్రజలకు ఇళ్లు ఇస్తామన్న వైసిపి ప్రభుత్వం జగనన్న కాలనీల్లో చేసిన మోసాలను వెలికితీస్తామని జనసేన పార్టీ నాయకులు తెలగం శెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గొర్స, కొమరగిరి గ్రామంలో కడుతున్న ఇళ్లను పార్టీ నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు 12, 13, 14 తేదీల్లో జగనన్న ఇళ్లు.. పేదల కన్నీళ్లు.. అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అన్యాయం జరిగిన లబ్ధిదారుల సమస్యలను తమ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. పేదలకు ఇళ్ల స్థలాల విషయమై ప్రభుత్వ తీరును ఎండగడతామన్నారు. అంతేకాక సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని, ప్రభుత్వం ఇస్తున్న నగదు బేస్‌మెంట్‌కు కూడా సరిపోవడం లేదని ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారని తెలగంశెట్టి ప్రశ్నించారు. మరికొన్నిచోట్ల మధ్యలోనే ఆగిపోయిన ఇళ్లు కట్టుకోలేక బోడి గోడలతో దర్శనం ఇస్తున్నాయన్నారు, దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, లబ్ధిదారులకు సబ్సిడీపై ఇసుక, సిమెంట్, ఐరన్, ఇటుక సరఫరా చేయాలని తద్వారా కొంతమంది లబ్ధిదారులకు కాలనీలు కట్టుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జ శ్రీను, బండి ఏసుబాబు, గంగాధర్ రావు, చిన్న వీరబాబు, శంకర్, శ్రీనివాస్, గణేష్, పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

కాట్రేనికోన : మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ముమ్మిడివరం ఎంపిటిసి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. కాట్రేనికోన మండలం బలుసుతిప్ప, మొల్లేటిమొగ, కొత్తపాలెం, పోర గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంఎల్ఎమట్లాడుతూ సిఎం జగన్ మత్స్యకారుల సంక్షేమానికి పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వ్యవసాయ రంగం తర్వాత రెండో స్థానంలో మత్స్య పరిశ్రమ ఉందన్నారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ జీవనం సాగించే గంగపుత్రులకు ప్రభుత్వం వేట విరామ సమయంలో రూ.10 వేలు అందిస్తోందన్నారు. చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. ఈనెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముమ్మిడివరంలో నిర్వహిస్తున్న సమావేశానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలి రావాలన్నారు. ఆ రోజున ఒఎన్‌జిసి రెండో విడత నష్ట పరిహారం రూ.46వేలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాడి ఏడుకొండలు, జెడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్ కుమార్, మత్స్యకార నాయకులు ఓలేటి సతీష్, మల్లాడి ఆదినారాయణ, బర్రె రాంబాబు, సంగాని చిన్ని, అప్పాజీ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ఐ.పోలవరం : జి.మూలపొలం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జెడ్‌పి ఉన్న పాఠశాలను విద్యా కమిటీ చైర్మన్ సంగని దుర్గాప్రసాద్, వై సి పి నాయకుడు మండపాటి భైరవస్వామి సోమవారం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. టెన్త్ విద్యార్థులకు రెండు నెలల నుంచి పిఎస్ బోధించే ఉపాధ్యాయుడు అనారోగ్యరీత్యా సెలవులో ఉన్నారని, తమకు సిలబస్ చెప్పేవారు లేరని విద్యార్థులు అడుగుతున్నారు. హైస్కూల్‌కు అతి దగ్గరగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి దూరంగా వేయాలని వారు అన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ అధికారితో మాట్లాడుతానని వైసిపి నాయకుడు సర్పంచ్ భర్త భైరవస్వామి హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎమ్. శ్రీనివాసరావు, బి.రవి, శ్రీనివాసరావు, జయప్రకాష్ నారాయణ ఉన్నారు.

మధుమేహం నిర్ధారణకు మెడికల్ క్యాంపు

పెదవలి : అంతర్జాతీయ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా ముక్కామలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాదిరెడ్డి బాబుజీవ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ షుగర్ వ్యాధిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అరిగెల అరుణకుమారి, సెక్రటరీ సలాది ఉదయభాస్కరరావు, ట్రెజరర్ ఎ.వాలసుబ్రహ్మణ్యం, ఎంపిటిసి జి.రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు రేలంగి ఏసు పాల్గొన్నారు.

ఘనంగా వనసమారాధన

నిడదవోలు : కుల, మతాలకతీతంగా కార్తీక వన సమారాధన నిర్వహించుకోవడం ఆదర్శనీయమని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మల్టిపర్పస్ కమ్యూనిటీ భవన అభివృద్ధి కమిటీ చైర్మన్ బయ్యే వెంకట్రావు అన్నారు. కమ్యూనిటీ భవన ప్రాంగణంలో సోమవారం జరిగిన కార్తీక వన సమారాధనలో ఎస్సి, బిసి, మైనార్టీ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ సమసమాజ స్థాపన అంబేద్కర్ ఆశయమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం కమిటీ సభ్యులను పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సమారాధనలో ఎస్.వెంకటేశ్వరరావు, ఇ.సత్యనారాయణ, నక్కా వెంకటేశ్వర్లు, ఎన్.జయరాజు, ఎమ్.డి ఆదాం, కె.వసంతరాయ పాల్గొన్నారు.

శివ నామమరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

కడియం : కార్తీక సోమవారం నేపథ్యంలో మండలంలోని కడియం, వేమగిరి, జేగురుపాడు, వీరవరం, మురమండ, కడియపులంక శైవ క్షేత్రాలు శివ నామస్మరణతో మారుమోగాయి. తెల్లవారుజాము నుండే ఆలయాలకు యాత్రికులు పోటెత్తారు. ఈశ్వరునికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో ఇఒలు, పాలకమండలి సభ్యులు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు పూర్తి

ప్రజాశక్తి-కాకినాడ కార్పొరేషన్

కాకినాడ 26వ డివిజన్ పురంవారివీధి ప్రాంతంలో సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మాజీ మేయర్ సుంకర శివప్రసన్న సాగర్, ట్రైనీకలెక్టర్ ప్రఖర్ జైన్, నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, అధికారులు, మాజీ కార్పొరేటర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ద్వారంపూడి ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్ల ప్రభుత్వ పాలనలో నవరత్న పథకాల ద్వారా ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడే ఉన్న అధికారుల ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ద్వారంపూడి విలేకర్లతో మాట్లాడుతూ 26వ డివిజన్‌లో రహదారులు, డ్రైనేజీలతోపాటు దాదాపు అభివృద్ధి పనులన్నీ పూర్తిచేశామన్నారు. త్వరలోనే ఆ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం కూడా పూర్తిచేసి నాణ్యమైన మంచినీరును అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాలు, సచివాలయ వ్యవస్థ పనితీరుపట్ల ప్రజల్లో పూర్తి సంతృప్తి వ్యక్తమౌతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్లు మీసాల ఉదయ్‌కుమార్, చోడిపల్లి ప్రసాద్, పసుపులేటి వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు సంగాని నందం, కామాడి సీత, చవ్వాకుల రాంబాబు, కర్రి శైలజ, కొప్పనాతి బాబి, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పైడా కాలేజీలో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలో పటవలలోని పైడా గ్రూపు విద్యాసంస్థల ఆధ్వర్యంలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్న 120 మంది విద్యార్థులు సోమవారం రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ క్రాస్ ఇంటర్నేషనల్, లయన్స్ క్లబ్ కాకినాడ జిల్లా ప్రొఫెషనల్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సూర్య ప్రకాష్ మాట్లాడారు. విద్యతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా ప్రాణాలను కాపాడి రక్తాన్ని దానం చేసినందుకు విద్యార్థులను ఆయన అభినందించారు. పైడా గ్రూప్ సెక్రటరీ పైడా శ్రీరామ్ మాట్లాడుతూ పైడా సంస్థలు సామాజిక సేవలో ముందున్నాయని తెలిపారు. బాదం బాలకృష్ణ బ్లడ్ బ్యాంక్ అధినేత బాలకృష్ణ హాజరై యువతీ యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ వీరభద్రరావు, డిడి రవీంద్రారెడ్డి, లయన్స్ క్లబ్ కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ బి.రవికుమార్, సెక్రటరీ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ దుర్గరాజు, ఎన్ఎస్ఎస్ యూనిట్ కో ఆర్డినేటర్ నాయుడు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని వినతి

ప్రజాశక్తి-కరప

మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని మండలంలో పర్యటిస్తున్న ఎంఎల్ఎ కన్నబాబుని రైతులు కలిసి విన్నవించుకున్నారు. సోమవారం రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు వేములవాడలో శివారు సిరిగలపల్లంక వాసులు కలిశారు. గ్రామంలో జ్వరాలతో చాలామంది బాధపడుతున్నారని, జ్వరాలు ఎందుకు వస్తున్నాయో తెలియడం లేదని, వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీనిపైన స్పందించి ఆయన గ్రామంలో పర్యటించారు. అక్కడ నుంచి జిల్లా వైద్య శాఖాధికారికి ఫోన్ చేసి, జ్వరాలు ఎక్కువగా ఉన్నాయని, వైద్య బృందాన్ని ఆ గ్రామానికి పంపించి, సర్వే నిర్వహించి, కారణాలు తెలుసుకోవాలని, ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యసేవలందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలోని రైతులు కలిసి తొలకరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని, నిబంధనలు సడలించి మద్దతుధరకు ధాన్యం కొనుగోలు చేయించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.మంగాదేవి భీమశంకర్, బండే తాతాజీ, అప్పనపల్లి పెద్ద, పెంకే సత్తిబాబు, గ్రామ కార్యదర్శి వీరభద్రరావు పాల్గొన్నారు.

పారదర్శకంగా రీ సర్వే గణాంకాలు

ప్రజాశక్తి-కాజులూరు

జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రీ సర్వేకు సంబంధించి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని కాకినాడ ఆర్‌డిఒ బివి.రమణ అన్నారు. సోమవారం కాజులూరు తహాశీల్దార్ కార్యాలయంలో జగనన్న శాశ్వత భూ హక్కు రీ సర్వే కు సంబంధించి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ బివి.రమణ మాట్లాడుతూ మండలంలో 19 రెవెన్యూ గ్రామాలకు గాను 11 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో రీ సర్వేకు సంబంధించి భూముల కచ్చితత్వం, విలువ గణాంకాలు పారదర్శకంగా రూపొందించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి రీ సర్వే డేటా ఎంట్రీని పరిశీలించారు. ఈ సమావేశంలో కార్యాలయ పరిపాలన అధికారి జి.వరహాలయ్య, తహాశీల్దారు సాయి సత్యనారాయణ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అప్పారావు, డిటి సుబ్బారావు, సర్వేయర్ రూపావతి, ఆర్ఐ వేగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థుల మధ్య ఘర్షణ

ఇద్దరికి కత్తిపోట్లు, జిజిహెచ్‌లో చికిత్స

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఓ ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థుల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ కత్తిపోట్లకు దారితీసింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారు కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గండేపల్లి మండలంలోని ఓ ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సెకండ్ ఇయర్, ఫైనల్ ఇయర్ విద్యార్థులు గొడవ పడ్డారు. ఇది కాస్తా కత్తిపోట్లకు దారితీసింది. ఈ దాడిలో ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఘంటసాల సాయితేజ, ముమ్మిడి సాయి తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు కాకినాడ జిజిహెచ్ తరలించారు. వీరి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెప్తున్నారు. గాయపడిన విద్యార్థులను ఎస్ఎఫ్ఐ నాయకులు టి.రాజా, సూరిబాబు పరామర్శించారు. ఘర్షణకు గల కారణాలు తెలియాల్సి ఉంది.


బడుగువానిలంకలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఆలమూరు

బడుగువానిలంక సచివాలయంలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ సంచార వైద్య శిబిరంలో సోమవారం 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి, వైసిపి నాయకులు దూలం సత్తిబాబు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ సంచార శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అనంతరం రోగులకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కటారి గంగరాజు, కటారి కుమార్, కార్యదర్శి యు.సుప్రియ, ఎఎన్ఎం రాజమణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




కలెక్టరేట్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శుక్లా తదితరులు

కుష్టు నిర్మూలనపై పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -అమలాపురం

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఈనెల 15 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు సర్వే నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంపై పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవాళ్లు ఇంటి వద్దకు వచ్చే ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి ఎండిటి మందులు వాడాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే బహుళ ఔషధ చికిత్సలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తారన్నారు. కార్యక్రమంలో. డిఆర్ఒ సిహెచ్ సత్తిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని సిహెచ్‌వి భరత్ లక్ష్మి, ప్రాంతీయాసుపత్రి సూపరిం టెండెంట్ శంకర్రావు, రెడ్ క్రాస్ కార్యదర్శి శర్మ, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జ్యోతిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మండల అభివద్ధి అధికారి ఐదం రాజు, పరిపాలన అధికారి వివిఎస్.ప్రసాద్ లు సోమవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. ద్వారపూడి, ఇప్పనపాడు, కేశవరం, ఏడిద, ఏడిద సీతానగరం గ్రామాల్లో ఎనిమిది వాలంటరీ పోస్టులు ఖాళీగా ఉండగా వీటికి 17 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

'నాడు-నేడు' పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

గుత్తెనదీవి గ్రామ పంచాయతీ పరిధిలో నాడు-నేడు పనులకు సోమవారం ప్రజాప్రతినిధుల శంకుస్థాపన చేశారు. జెగ్గంపేట, రాఘవేంద్రపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలకు రూ.50 లక్షలతో ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి సమక్షంలో జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి వీర వెంకట సత్య సుబ్బరాజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలోసొసైటీ అధ్యక్షులు కశిలింక నరసిహమూర్తి, ఎంపిటిసి సభ్యుడు జొన్నాడ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల సందర్శన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ప్రభుత్వం కేటాయించిన భూములను సోమవారం జనసేన పార్టీ నాయకుల సందర్శించారు. ప్రభుత్వం లబ్ధిదారులుకు గృహాలు నిర్మించాలని వారు ప్లకార్డులు ప్రదర్శించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా అల్లవరం మండలం డి.రావులపాలెం, దేవగుప్తం, ఎంట్రుకోన గ్రామాల్లో డిఎంఆర్.శేఖర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వం కేటాయించిన భూములు సందర్శించారు. శేఖర్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు కేటాయించినప్పటికీ లబ్ధిదారులకు ఇప్పటికీ ఇళ్ళు నిర్మించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యంగా పరిగణించాలన్నారు. **ఉప్పలగుప్తం** జగనన్న లే అవుట్లల్లో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు ఎన్ని నిధులు కేటాయించారు, స్థలాలు మెరక చేయడానికి కేటాయించిన నిధుల వివరాలు కోరుతూ జనసేన పార్టీ నాయకులు డిఎంఆర్.శేఖర్ ఆధ్వర్యంలో చల్లపల్లి, ఎన్.కొత్తపల్లి పంచాయతీ కార్యాలయాల్లో అర్జీ లు అందజేశారు.

భూ సర్వేపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-కాజులూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర భూ సర్వేపై రైతులు అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహశీల్దార్ బి.సుబ్బారావు అన్నారు. సోమవారం మండలంలోని శలపాక, దుగ్గుదుర్రు గ్రామాల్లో రైతులకు సమగ్ర భూ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను ఈ సమగ్ర భూ సర్వే ద్వారా పరిష్కారం కాగలవని ఆయన అన్నారు. ప్రతి రైతూ తమ భూమికి సంబంధించి డాక్యుమెంట్లు ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా నంబర్ వివరాలను స్థానిక రెవెన్యూ అధికారులకు అందించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో తణుకువాడ శలపాక సర్పంచులు నరాల సుబ్బరాజు, పోతు గనిరాజు, గనికమ్మ, అజయ్ కుమార్, పెంకే శ్రీజ్యోతి, పి.వరప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని దాష్టీకం వార్త అవాస్తవం

ప్రజాశక్తి-కరప

కరప నక్కా సూర్యనారాయణ మూర్తి హైస్కూల్లో విద్యార్థిపై ఉపాధ్యాయుడి దాష్టీకం అంటూ సోషల్ మీడియాలో వచ్చిన వార్త అవాస్తమని అధికారులు తెలిపారు. దీనిపై స్పందించి కరప ఎంఇఒ కె.కృష్ణవేణి, పోలీసులు విచారణ చేపట్టారు. పిహెచ్‌సి వైద్యాధికారి విద్యార్థిని పరీక్షించి ఎటువంటి గాయాలూ లేవని నిర్ధారించారు.

జగనన్న ఇళ్ల పట్టాలపై వినతి

ప్రజాశక్తి- కరప

మండలంలో జగనన్న ఇల్లు పట్టాలను అర్హులైన లబ్ధిదారులకు అందించిన వివరాలను అందించాలని జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు, పి.దుర్గాప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బి.గంగాధర్ ఆధ్వర్యంలో సచివాలయ అధికారికి వినతిపత్రం అందించారు. ఇప్పటివరకు ఎంతమందికి ఇంటి రుణాలు మంజూరు చేశారు, ఎన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఎంతమంది అర్హులకు పట్టాలిచ్చారో తెలియపరచాలని దరఖాస్తులో కోరినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లెళ్ల ప్రసాద్, వై.పండు, రమేష్ పాల్గొన్నారు.

'స్పందన' సమస్యల తక్షణ పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు నాణ్యమైన పరిష్కారం అందించడమే లక్ష్యమని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ పేర్కొన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వచ్చిన ప్రతి అర్జీనీ నిర్ణీత వ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ఆయా అంశాలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేనేజర్ కర్రి సత్యనారాయణ, నాగశాస్త్రులు, పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి కాకినాడ రూరల్

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కొప్పిశెట్టి సురేష్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత తహశీల్దారు రేలంగి బాపిరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో పుట్టినరోజు అత్యంత ప్రధానమైన పండుగ అన్నారు. మానవ బంధాలను పటిష్టం చేసే పుట్టినరోజున వృద్ధులకు దుప్పట్లు సమకూర్చడం, భోజన వితరణ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, రాఘవరావు, అడబాల సత్తిబాబు పాల్గొన్నారు.

దాడిపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

సోమవారం సీతానగరం మండలం ముగ్గళ్ళకు చెందిన కాటే రాముపై దాడి చేసిన ఘటనలో సీతానగరం పోలీసులు కేసు నమోదు చేశారు. డబ్బులు విషయంలో వివాదం జరిగి బొబ్బిల్లంక కు చెందిన సోడదాసి రమేష్ రాము తలపై కొట్టాడు. ఈ మేరకు రాము పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ శుభశేఖర్ తెలిపారు.

ఆటో ఢీకొని వృద్ధుని మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

ఆటో ఢీకొని వద్ధుడు మృతి చెందాడు. ఈ సంఘటనపై సోమవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం నర్సిపూడి గుమ్మలేరు ఆర్అండ్‌బి రహదారిపై మోదుకూరు ఎస్‌సి పేట వద్ద అదే గ్రామానికి చెందిన వద్ధుడు ఆకుల మున్నియ్య(72) సోమవారం ఉదయం బహిర్భూమికి వెళ్లేందుకు రహదారి వెంబడి నడిచి వెళుతున్నాడు. ఇంతలో అటుగా వెళుతున్న ఆటో వద్ధుని ఢీకొనడంతో డ్రైనేజీలో పడి మృతి చెందాడు. ఈ మేరకు మున్నియ్య కుమారుడు ఆకుల చౌదరి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


దీక్షా శిబిరంలో ప్రజా సంఘాల నాయకులు

దంగేటి రాంబాబును అరెస్టు చేయాలని డి మాండ్

ప్రజాశక్తి -అమలాపురం

చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి ఎస్‌టి మహిళా ఉద్యోగిని రొడ్డ భవాని పై భవాని మృతికి కారకులైన దంగేటి రాంబాబు ను అరెస్టు చేయాలని భవాని న్యాయ పోరాట సమితి డిమాండ్ చేసింది. స్థానిక కలెక్టరేట్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 74వ రోజుకి చేరుకున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాగిత శ్రీనివాసరావు మాట్లాడుతూ రాంబాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ గూడపాటి విజయకుమార్, మాల మహానాడు నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు,ఎన్.దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి -మండపేట

ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఆదేశాల మేరకు 2 వార్డులో జరుగుతున్న పలుఅభివృద్ధి పనులను సోమవారం 2 కౌన్సిలర్ చిట్టూరి సతీష్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఆయన వెంట పురపాలక సంఘ డిఇ సత్యనారాయణ, ఎఇ సత్యనారాయణ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సీతానగరం

జగనన్న పేదలందరికీ ఇళ్ల నిర్మాణ కాలనీలో విద్యుత్ లైన్ నిర్మాణంలో పనులు చేస్తున్న కార్మికుడు విద్యుదాఘాతానికి గురై సోమవారం మృతి చెందాడు. వివరాలు ఇవి.. విద్యుత్ లైన్ నిర్మాణానికి కాంట్రాక్టర్ వెస్ట్ బెంగాల్ నుంచి 14 మంది కార్మికులను తీసుకొచ్చాడు. పురుషోత్తపట్నం పంచాయతీ పరిధిలో రామచంద్రపురం జగనన్న కాలనీల్లో వారు పనిచేస్తున్నారు. లాల్ ముండా(31) పనులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఈ ఘటనపై సీతానగరం పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శుభ శేఖర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, అనంతపల్లి గ్రామ శివారు 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీను వెనుక నుంచి బైక్‌తో ఢీకొన్న ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. హైవే అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. నల్లజర్ల మండలం అచ్చన్న పాలెం ఎస్‌సి కాలనీకి చెందిన బోడి గడ్ల యువరాజ్ బైకుపై ఎర్నగూడెం వైపు వెళ్తున్నాడు. అనంతపల్లి గ్రామ శివారులో బ్రిడ్జిపై ఆగి ఉన్న లారీను వెనుక నుంచి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో యువరాజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని వెంటనే అంబులెన్స్‌లో కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.

సారా బట్టీలపై దాడులు

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలో పలుచోట్ల సారా బట్టీలపై సోమవారం దాడులు నిర్వహించి 20 లీటర్ల సారా సీజ్ చేసి,500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. కోమటికుంటలో400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. మైనం పోసిబాబును అదుపులోకి తీసుకున్నామని అన్నారు. జగన్నాథపురం చెరుకు తోటలో దాడులు నిర్వహించి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.. 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి అద్దేపల్లి చిరంజీవిని అదులోకి తీసుకుని కేసులు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.